సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

- మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్‌కు ఆదరణ
- మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు ఖాయం



బీఆర్‌ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి తదితరులు

అల్వాల్/గౌతంనగర్: ప్రజా సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని బీఆర్‌ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ మల్లికార్జుననగర్‌కు చెందిన పలువురు బీజేపీ నేతలు దక్షణామూర్తి, దత్తాత్రేయ, గోవర్ధన్, గోపి, వినోద్‌లు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోని జితేందర్‌రెడ్డిని ఆహ్వానించారు. మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రాముయాదవ్, సిద్ది రాములు, మల్లేష్ యాదవ్, బాచు, బైరు అనిల్, మడపటి వీరేశం, జనార్దన్ తదితరులు ఉన్నారు.

అల్వాల్‌లో..

మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు ఖాయమని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె అల్వాల్ డివిజన్ పరిధిలోని ముత్యంరెడ్డినగర్, నాగిరెడ్డి కాలనీలలో ఆమె పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జార్జ్ కాలనీ వాసులు సతీష్‌కుమార్, ఈశ్వర్‌చారి, రాజేష్, మహిళలు వీణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం డివిజన్‌లో..

మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా బుధవారం స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్ డివిజన్ పరిధిలోని వెంకటపురం, టెలికాం కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు ఖాయం

అల్వాల్: మల్కాజిగిరిలో మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు ఖాయమని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం అల్వాల్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



ప్రచారంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



గౌతంనగర్‌లో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు



వెంకటాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సబితకిషోర్ తదితరులు



అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి



మల్కాజిగిరిలో ప్రచారం చేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి భార్య మమతారెడ్డి

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం



బోడుప్పల్: మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ గెలుపే లక్ష్యంగా కృషి చేద్దామని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహరెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం 7, 19 నిర్వహించిన గడప గడప కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, ఈ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజల్లో స్పందన లభిస్తోందన్నారు. కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, తోటకూర అజయ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్‌రెడ్డి, 19వ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉట్కూరి శారద, వెంకటేశ్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న కాకతీయ కళానగర్ వాసులు

బోడుప్పల్: బోడుప్పల్‌కు చెందిన పలువురు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నర్సింహరెడ్డి, మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి, అధికార ప్రతినిధి హరినాథ్‌రెడ్డి సమక్షంలో లక్ష్మినగర్‌కు చెందిన మాజీ కాలనీ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, రమేష్‌బాబు, మల్లప్ప, కాలనీవాసులు మహేందర్‌రెడ్డి, కృష్ణయ్య, సుందర్‌రామిరెడ్డి, నరహరి చేరారు. న్యూసాయి మారుతీనగర్ నుంచి నరసింహ, సుబ్బారెడ్డి, యాదగిరి, రాంబాబు చేరారు. అలాగే కాకతీయ కళానగర్‌కు చెందిన పలువురు కార్పొరేటర్లు తోటకూర అజయ్‌యాదవ్, బొమ్మక్ కళ్యాణ్‌కుమార్ సమక్షంలో భిక్షపతి, శ్రీశైలం, అర్జున్, కుమార్, మల్లేష్, మహేష్, సీతారామ్ తదితరులు చేరారు.

ఉప్పల్‌లో బీజేపీకి తిరుగులేదు



ఉప్పల్: ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్‌కు మద్దతుగా రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ బుధవారం ఉప్పల్‌లో బీజేపీ, జనసేనతో కలిసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఉప్పల్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్‌లో బీజేపీకి తిరుగులేదన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికుట్రలు చేసినా ఉప్పల్‌లో ఎగిరేది బీజేపీ జెండానే అన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అన్నారు. బీఆర్‌ఎస్‌కు అధికారం ఇస్తే ముఖ్యమంత్రి కూతురు లిక్కర్ స్కాంలో పీకల వరకు కూరుకుపోయిందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని యువతీ, యువకులు, ఉద్యోగులు, విద్యావంతులు అలోచించి ప్రభాకర్‌ను గెలిపించాలని కోరారు. హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్, డా.శిల్పారెడ్డి, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, దేవసాని బాలచందర్, రావుల బాలకృష్ణ, రేవల్లి రాజు, మహంకాళి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

బోడుప్పల్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బుధవారం ఆయన సర్టిఫికేట్లు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆరోగ్యవంతమైన జీవితానికి ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను కేవలం చదువులకే పరిమితం చేయకుండా వారికి ప్రతిభ ఉన్న రంగాల్లో రాణించే విధంగా శిక్షణ ఇప్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను కూడా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సర్టిఫికేట్లు అందజేస్తున్న కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి

అరోరాలో 'ఆరంభం'



రామంతాపూర్: అరోరా పీజీ కళాశాలలో బుధవారం నూతన విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆరంభం–2023 పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.మాధవి మాట్లాడుతూ అరోరా పీజీ కళాశాల విద్యలోనే కాకుండా వివిధ నైపుణ్యాలను మెరుగు పర్చడంలో సహాయపడుతూ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులే తమ కళాశాలకు బ్రాండ్ అంబాసిడర్స్ అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ, ఎంసీఏ విభాగాధిపతులు డాక్టర్ సీహెచ్ సతీష్‌కుమార్, ఇ.దేవేందర్‌రావుతో పాటు ఉపాధ్యాయులు, నూతన విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల అర్జీలను స్వీకరించనున్న ఎన్నికల పరిశీలకులు

సాక్షి, మేడ్చల్ జిల్లా: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయపరిశీలకులు, జిల్లా పోలీస్ అబ్జర్వర్లకు ఎన్నికల ప్రవర్తన, నియమావళి ఉల్లంఘనలపై ప్రజలు, పార్టీల ప్రతినిధులు ఫోన్ నంబర్ల ద్వారా గానీ లేదా నేరుగా కలిసి ఫిర్యాదు చేసేందుకు జిల్లా ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. పరిశీలకుల ఫోన్ నంబర్లు, అందుబాటులో ఉండే సమయాలు ఈ విధంగా ఉంది.

ఎన్నికల పరిశీలకులు నేరుగా కలిసే సమయం ఇదే..

- మేడ్చల్ నియోజకవర్గానికి సంబంధించి ఎస్.కె.జైన్‌ను కీసరలోని మేడ్చల్ రిటర్నింగ్ ఆఫీసులో ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు..
- ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాలకు సంబంధించి పూర్వా గార్గ్‌ను కలెక్టరేట్లోని మొదటి అంతస్తులో ఎఫ్‌- 26లో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు..
- కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లికి సంబంధించి అమన్మిట్టల్‌ను ప్రగతినగర్‌లోని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్‌లో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు..
- వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్ మీనాను కలెక్టరేట్లోని మొదటి అంతస్తులోని ఎఫ్‌–26లో ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు..
- వ్యయ పరిశీలకులు బాలాసాహెబ్ బాపూరావు‌ను ప్రగతినగర్‌లోని ఇండియన్ నేషన్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్‌లో ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు..
- జిల్లా పోలీస్ అబ్జర్వర్ నేహా యాదవ్ కలెక్టరేట్లోని ఎఫ్‌–26లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు అందుబాటులో ఉంటారు.

ఉప్పల్ ప్రజల రుణం తీర్చుకుంటా..

- ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి



చర్లపల్లిలో వాహనదారుడితో ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి

కుషాయిగూడ: ఎక్కడికి వెళ్లినా కుటుంబ వ్యక్తిగా నాపై ఆదరణ చూపుతున్న ఉప్పల్ ప్రజల రుణం తీర్చుకుంటానని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన చర్లపల్లి డివిజన్ సాయినగర్, కృష్ణారెడ్డినగర్ కాలనీ, సుభాష్‌నగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రధాన రోడ్డుపై వ్యాపారులతో పాటు వాహనదారులను కలుస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి మద్దతు తెలుపుతున్న తీరు సంతోషం కలిగించిందన్నారు. ఉప్పల్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం యాదగిరి, సీతారాంరెడ్డి, గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

ఉప్పల్: ఉప్పల్ డివిజన్‌లో గడప గడపకు కాంగ్రెస్ నేతలు అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఓటు అభ్యర్థించారు. స్థానికంగా ఉండే ప్రతి ఇంటికీ వెళ్లి కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోరంపేట కృష్ణ, తెల్కల మోహన్‌రెడ్డి, రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలి

మల్లాపూర్: పేదలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత బందారం శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. నాచారం డివిజన్ పరిధిలోని బాబానగర్, నాచారం, సావర్కనగర్ కాలనీల్లో ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ పరమేశ్వర్‌రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇస్తే ఉప్పల్ రూపు రేఖలు మార్చేస్తారన్నారు. నాచారంలో కాంగ్రెస్ ప్రచారానికి స్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో జి.కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రఘు, జాఫర్, టోనీ తదితరులు ఉన్నారు.

మల్లాపూర్ ఓల్డ్ విలేజ్‌లో..

కారును ఓడిద్దాం.. కాంగ్రెస్‌ను గెలిపిద్దామని కాంగ్రెస్ నేత బెల్లం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా మల్లాపూర్ ఓల్డ్ విలేజ్, ఎస్సీ కాలనీ, జెన్‌ఎన్‌యూఆర్‌ఎం, నాగలక్ష్మీనగర్ కాలనీలో బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బెల్ల గట్టయ్య, రాజుగౌడ్, బాలరాజ్‌గౌడ్, కప్పర సాయిగౌడ్, మధుసుదన్‌రెడ్డి, ఫసియుద్దీన్, పర్వతాలు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు



చర్లపల్లిలో హారతులతో పరమేశ్వర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

ఉప్పల్ బరిలో 32 మంది అభ్యర్థులు

ఉప్పల్: ఉప్పల్‌లో 32 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇప్పటి వరకు ఉప్పల్‌లో 64 నామినేషన్లు వచ్చాయి. అందులో 37 మంది అభ్యర్థులు ఉన్నారు. బుధవారి జరిగిన నామినేషన్ల ఉప సంహరణ కార్యక్రమంలో భాగంగా ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను విరమించుకున్నట్లు అధికారులు తెలిపారు. అందులో యుగ తులసి పార్టీకి చెందిన అభ్యర్థి టీవీఎస్ మోహన్ విశాల్, స్వతంత్య అభ్యర్థి రాథోడ్ రవీంద్ర నాయక్ తమ నామినేషన్లను ఉప సంహరించుకున్నారు.

మల్కాజిగిరి అసెంబ్లీ బరిలో 33 మంది

మల్కాజిగిరి: నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత మల్కాజిగిరి అసెంబ్లీ స్థానంలో 33 మంది పోటీలో ఉన్నారు. మొత్తం 41 మందిలో 8 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. పార్టీల అభ్యర్థులు కాకుండా మిగతా వారికి గుర్తులు కేటాయించాల్సి ఉంది. ప్రధాన పార్టీ అభ్యర్థులకు ఆయా పార్టీల నుంచి పోటీలో ఎవరూ లేకపోవడంతో రెబల్స్ బెడద తప్పినట్లే..

మద్యం షాపుపై చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్: నాచారం భవానీనగర్ ప్రధాన రహదారిపై ఉన్న మద్యం షాపుపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎల్లగొని ప్రేమ్‌రాజ్ గౌడ్ అన్నారు. బుధవారం నాచారంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం షాపు వల్ల తాగుబోతులతో నిత్యం మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 100 మీటర్ల లోపు దేవాలయం ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపు ఏర్పాటు చేసి చుట్టుపక్కన ఉన్న ప్రజలకు, మహిళలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. మద్యం షాపు నడపడానికి అక్కడ ఎవరికీ పర్మిషన్ ఇవ్వకూడదని అన్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

అమ్మవారి చీరల బహిరంగ వేలం

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని సహస్రలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువైన అమ్మవారి చీరల బహిరంగ వేలం వేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ నెల 20, డిసెంబర్ 4, డిసెంబర్ 11న తేదీల్లో సోమవారం రోజుల్లో బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు. అమ్మవారి చీరల కోసం ఆసక్తి గలవారు ఆయల ప్రాంగణంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే వేలంలో పాల్గొనాలని సూచించారు.

ఇస్త్రీ చేస్తూ.. దోసెలు వేస్తూ..

- ప్రచారంలో ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



చిలుకానగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న విశ్వ బ్రాహ్మణులు

కుషాయిగూడ: ఎన్నికల ప్రచారంలో ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి దూసుకెళ్తున్నారు. బుధవారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, తిరుమలనగర్, తిరుమలనగర్ ఎక్స్‌టెన్షన్ కాలనీ, హెచ్‌బీకాలనీ ఫేజ్–1లో ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇస్త్రీ చేస్తూ.. దోసెలు వేస్తూ.. మటన్ కొడుతూ.. ఆటో నడుపుతూ.. కూరగాయలు విక్రయిస్తూ.. బట్టలు కుడుతూ ఆత్మీయ పలకరింపులతో ఉత్సాహంగా ప్రచారం సాగించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బోదాసు రవి, గుమ్మడి జంపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్, గడియారం రామకృష్ణ, రమేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఎగిరేది గులాబీ జెండా

ఉప్పల్: ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు బుధవారం బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు. చిలుకానగర్ గుట్టపై ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో బ్రహ్మంగారిని దర్శించుకున్నారు. విశ్వ బ్రాహ్మణులకు అండగా ఉంటానని తెలిపారు. బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావు, కోకొండ జగన్, అశోక్ చారి, బ్రహ్మచారి, శశధరచారి తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ బీరప్పగడ్డలో కురుమ సంఘం అధ్యక్షులు గోరిగే ఎల్లయ్య ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించారు.

ఉనికి కోసమే ప్రతి పక్షాల ఆరాటం

మల్లాపూర్: ఉనికిని కాపాడుకోవడానికే కాంగ్రెస్, బీజేపీలు ఎన్నికల్లో పోటీ పడుతున్నాయని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్‌నగర్, సూర్యనగర్, బ్యాంక్ కాలనీ, మల్లికార్జున్‌నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి బండారి లక్ష్మారెడ్డి ప్రచారం చేశారు. సుభాష్‌నగర్‌కు చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

నాచారంలో..

నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో నాచారంలో 45 టీమ్‌లతో ముమ్మరంగా ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. నాచారం ప్రాంతానికి చెందిన విశ్వకర్మలు 120 మంది కార్తికేయనగర్‌లో మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, గ్రేటర్ బీఆర్‌ఎస్ నేత సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.



నాచారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్



కూరగాయలు విక్రయిస్తున్న ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

నియామకం



కీసర: కీసర మండల కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షుడిగా కీసర గ్రామానికి చెందిన చిక్కుడు రమేష్‌ముదిరాజ్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్ చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోల కృష్ణాయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

మేడ్చల్‌రూరల్: విద్యార్థులు భవిష్యత్‌లో వ్యాపారవేత్తలుగా ఎదగాలని సెలరోట్ సిస్టమ్స్ సీఈఓ సృజన, ఎస్‌ఆర్‌ఈసీ కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎస్‌ఆర్‌ఈసీ కళాశాలలో బుధవారం ఎంబీఏ విద్యార్థుల ఓరియెంటేషన డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సాంకేతికత అందిపుచ్చుకుని తమలోని నైపుణ్యాలను వెలికి తీసి మంచి గుర్తింపు సాధించాలన్నారు. విద్యార్థి దశలో కష్టపడితేనే భవిష్యత్తులో ఆనందంగా గడపవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నర్సింహరెడ్డి, ప్రిన్సిపల్ లోకనాథం, ప్రమోద హోలీస్టార్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో భారీగా నగదు పట్టివేత

ఉప్పల్: రామంతాపూర్ నుంచి ఆదిలాబాద్‌కు తరలిస్తున్న రూ.50 లక్షల నగదును మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు అడ్డుకుని స్వాధీనం చేసుకున్న ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇద్దరు వ్యక్తులు రామంతాపూర్ నుంచి ద్విచక్ర వాహనంపై నగదుతో ఆదిలాబాద్‌కు వెళ్తున్నారనే సమాచారం అందుకున్న పోలీసులు రామంతాపూర్ పెట్రోల్ బంక్ వద్ద అదుపులోకి తీసుకుని చెక్ చేయగా వారి వద్ద రూ.50 లక్షల నగదు లభించింది. వీటికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును ఉప్పల్ పోలీసులకు అప్పగించారు.